BHARATH SAMACHAR DIGITAL

15, జులై 2024, సోమవారం భారత్ సమాచార్

పోలీసులకు అంతు చిక్కటం లేదు



భారత్ సమాచార్, నంద్యాల ;

రాష్ట్ర వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ముచ్చుమర్రి మైనర్ బాలిక హత్యాచారం కేసు ఆంధ్రా పోలీసులకు సవాల్ విసురుతోంది. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో ఏనిమిదేళ్ల బాలిక అదృశ్యమై వారం రోజులు గడిచిపోయాయి. ఇప్పటికి కేసుకు సంభందించిన పూర్తి ఆధారాలు లేవు. మైనర్లైన ముగ్గురు నిందితులు దొరికారు... అత్యాచారం చేశాం. చంపేశాం. ఇది నిందితులు ఇచ్చిన వాగ్మూలం. కానీ బాలిక శవం మాత్రం ఇంకా దొరకలేదు. నిజాలు బయట పడటం లేదు. కేసు నిరూపణకు ఆధారాలు దొరకటం లేదు. సాక్ష్యాలు సంపాదించటం కోసం పోలీసులు జుట్టు పీక్కుంటున్నారు.

క్షుద్ర పూజ కోణంలో...

బాలిక కోసం పోలీసుల అన్వేషణలో.. ఓ ప్రాంతంలో క్షుద్ర పూజలు జరిగాయనే అనుమానం వ్యక్తమైంది. కానీ ఆ ప్రాంతలో పూలు కుంకుమ దొరికాయి కానీ, రక్తం జాడ లేదు. అంటే అక్కడ బాలికపై క్షుద్ర పూజ జరిపి బలి ఇచ్చారనే ఆధారాలు లభించలేదు. ఇక బాలలు సైకిల్ పై శవాన్ని తీసుకువెళ్లారటానికి ఆధారాలు లేవు. నదిలోనూ.. తుప్పల్లోనూ మృతదేహం దొరకలేదు. ఒకరు మృతి చెందిన మూడు రోజుల్లో మృతదేహం దొరుకుతుంది. నీటిలో తేలి ఆడుతుంది. లేదా బహిరం ప్రదేశంలో కుళ్లిన స్థితిలో కనిపిస్తుంది. ఒక వేళ పాతిపెడితే.. ఆ సమాధి కనిపిస్తుంది. ఈ ఆధారాలేవీ దొరకలేదు. దీంతో కేసు మరింత మిస్టరీగా మారింది. ఇప్పటికే పోలీసుల దర్యాప్తులో .. ఓ పిల్లోడి తండ్రి గురించి ఆశ్చర్యకర సమాచారం వెలుగు చూసింది. అతడు క్షుద్ర పూజలు నిర్వహిస్తాడట. పైగా మద్యం వ్యాపారి. పోలీసులు అదుపులోకి తీసుకోగానే .. తమ కుమారుడే అత్యాచారం చేశాడని, ఈ కేసు నుంచి తప్పించటానికే అమె శవాన్ని కృష్ణానది మధ్యలో పడవేసినట్టు చెప్పాడట.

రోజులు గడిచే కొద్ది ఈ కేసులో కొత్త ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
ఆ బాలిక బతికే ఉందా? కిడ్నాప్ చేసి దాచారా? అనే ప్రశ్నలు చిక్కుముడి వేస్తున్నాయి. చిన్న పిల్లలైతే కేసు తీవ్రత తగ్గుతుంది. వీరిని జువైనల్ కోర్టులో శిక్షిస్తారు. ఏడెనిమిది ఏళ్లల్లో మళ్లీ బయటకు వస్తారు.

ఇదిలా ఉంటే ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే మరో దారుణం చోటుచేసుకుంది. విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలోని ఓ గిరిజన గ్రామంలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం చేసిన ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి రాజుతో ఆమె ఫోన్లో మాట్లాడారు. జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులతో కూడా

మాట్లాడిన ఆమె.. ఘటనపై పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలపై చర్యలు చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు.

మరికొన్ని వార్తలు...

ఇద్దరు ప్రియులతో.. తండ్రిని చివరికి ?

© 2024 Bharath Samachar